క్లుప్తంగా

ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదు



ఎల్లారెడ్డి : ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని పలు దుకాణాలలో, హోటళ్లలో సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పలు హోటళ్లలో వాడుతున్న ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ఇస్తార్లను స్వాధీనం చేసుకున్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గం



రామారెడ్డి : రామారెడ్డి మండల ఎమార్పీఎస్ నూతన కమిటీని సోమవారం ఎమార్పీఎస్ రాష్ట్ర నాయకులు వెంకటరాములు ఎన్నుకున్నారు. ఎమార్పీఎస్ రామారెడ్డి మండల అధ్యక్షులుగా ఇనుగుర్తి రాజనర్సయ్య, ఉపాధ్యక్షులుగా కస్తూరి సాయిలు ప్రధాన కార్యదర్శి దుబ్బాక లక్ష్మీనారాయణ, కార్యదర్శి దుబ్బాక లక్ష్మణ్, మహిళా కమిటీ విభాగం మహిళ అధ్యక్షురాలుగా బాణాపురం లావణ్య, ఉపాధ్యక్షులుగా ఎల్ల మానస ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీకార్యదర్శి బట్టు వెంకట్రాములు కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్షణం, కామారెడ్డి జిల్లా కార్యదర్శి యాదగిరి, లక్ష్మీనారాయణ, సాయిలు పాల్గొన్నారు.

ప్రత్యేక సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం



భిక్కనూరు : భిక్కనూరు మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సమావేశాన్ని తాము బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీకి ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ యాదగిరి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిరెడ్డి మాట్లాడారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్అలీ ప్రత్యేక ఆహ్వానితునిగా పిలవడంపై తాము అభ్యంతరం తెలుపుతున్నామన్నారు. ఆయన సమావేశానికి వస్తున్నందున బీఆర్ఎస్ పార్టీకి చెందిన జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు సొసైటీ అధ్యక్షులు సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. విలేకరుల సమావేశంలో రామేశ్వర్ పల్లి, తిప్పాపూర్ అంతంపల్లి, సొసైటీ అధ్యక్షులు వెంకటరెడ్డి, భూమిరెడ్డి, వెంకట్రెడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పార్టీ నాయకులు వేణు బాలాగౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా రాజనర్సు



దోమకొండ : దోమకొండ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మామిండ్ల పెద్ద రాజనర్సు గెలుపొందారు. సోమవారం సంఘ భవనంలో జరిగిన ఎన్నికల్లో రాజనర్సుకు 78 ఓట్లు రాగా, ప్రత్యర్థి లక్ష్మీనారాయణకు 48 ఓట్లు వచ్చాయి. 31ఓట్ల మెజార్టీతో రాజనర్సు గెలుపొందారు. ఐదేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగుతారు. గతంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా ఉన్న రాజు స్థానంలో పెద్ద రాజనర్సును సంఘం ప్రతినిధులు ఎన్నుకున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



భిక్కనూరు : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ సోమవారం పేర్కొన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాలు జారీ చేశారన్నారు. తాగునీరు కలుషితం కాకుండా సిబ్బంది పలు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



రామారెడ్డిలో వైద్యులను సన్మానిస్తున్న సిబ్బంది



పిట్లంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో..



బాన్సువాడలో..

వైద్యులు ప్రాణదాతలు

అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లావ్యాప్తంగా వైద్యులను సన్మానించారు. ఆస్పత్రుల్లో, పీహెచ్‌సీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వారి సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



బీబీపేటలో వైద్యురాలు భానుప్రియను సన్మానిస్తున్న వైద్య బృందం

కామారెడ్డి పట్టణంలో..



కామారెడ్డిలో లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

కామారెడ్డి అర్బన్ : జిల్లాకేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద కార్యాలయంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు చిలువేరి మారుతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన 20 మంది డాక్టర్లను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కృష్ణహరి, హరిధర్, సంతోష్, ప్రవీణ్, శ్రీనివాస్, భూపేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



రాజంపేటలో..



మత్తమాలలో..



బిచ్కుందలో..



లింగంపేటలో..

ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ



రాజంపేట ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు



తాడ్వాయిలో..



మద్నూర్‌లో..



భిక్కనూరులో..

రాజంపేట : రాజంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 4 ఫిర్యాదులు అందినట్లు తహసీల్దార్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె రాజేశం, ఎంఈవో రామస్వామి వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డిలో నిర్వహించిన ప్రజావాణిలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని డీటీ చరణ్‌సింగ్, విద్యుత్‌శాఖ డీఈ గణేశ్ సోమవారం తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో తహసీల్దార్ కార్యాలయంలో, విద్యుత్ శాఖ కార్యాలయాలలో నిర్వహించిన ప్రజావాణిలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని వారు తెలిపారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రహీమొద్దీన్ మాట్లాడుతూ ఈ ప్రజావాణికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యాయన్నారు. మూడు ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి వీరనందు, ఎంపీడీవో సయ్యద్ సాజీద్ అలీ, ఏవో శ్రీకాంత్, వెటర్నరీ డాక్టర్ రాంచంద్రం తదితరులున్నారు.

మద్నూర్‌లో..

మద్నూర్(జుక్కల్) : ప్రజావాణితో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ ముజీబ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. మండలంలోని పలు శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి పాల్గొన్నారు. రెవెన్యూకి సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు. వాటిని తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్ మండల అభివృద్ధి అధికారి ప్రేమ్ కుమార్, ఎంఈవో ఎల్లయ్య వ్యవసాయ అధికారిని రాధా ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



కామారెడ్డి టౌన్ : వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ మెప్మా రిసోర్స్ పర్సన్స్(ఆర్పీ)కు సూచించారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఆర్పీలతో సమీక్ష నిర్వహించారు. పట్టణ అభివృద్ధిలో ఆర్పీలు భాగస్వాములు కావాలని కోరారు. సమస్యలుంటే పీడీ శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యలపై కౌన్సిల్‌లో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, సీవోలు జీవిత, అనసూయ,ఆర్పీలు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఐఈఏ వ్యవస్థాపక దినోత్సవం



కామారెడ్డి అర్బన్ : ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్(ఏఐఐఈఏ) 74వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సోమవారం ఎల్ఐసీ కామారెడ్డి శాఖలో జెండా ఆవిష్కరణ, కేక్ కట్ చేసి ఘనంగా చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అనుబంధ ఎంప్లాయీస్ యూనియన్ కామారెడ్డి శాఖ అధ్యక్షుడు పి.సంపత్‌కుమార్, ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి కేవై. అనిల్‌కుమార్, ప్రతినిధులు విద్యాసాగర్, ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ కృష్ణ మోహన్, ఏఓలు రాకేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన



గాంధారి(ఎల్లారెడ్డి) : సైబర్ నేరాలు, చట్టాలపై గండివేట్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడపవద్దు



ఎల్లారెడ్డి : వాహనదారులు నెంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలను నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని ఎస్సై మహేష్ అన్నారు. సోమవారం పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన వాహనదారులకు అవగాహన కల్పించారు. ఏఎస్సై విజయ, సిబ్బంది తదితరులున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని సమీకృత భవనంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నీలావతి ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పాల్త్య విఠల్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఆయా శాఖ అధికారులు గత మూడు నెలల సమస్యలు–పరిష్కారాలను వివరిస్తారన్నారు. మండలంలో 17 జీపీలకు 8 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. అయితే వీరి పదవీకాలం జులై 3తో ముగుస్తుండడంతో మంగళవారం ఇదే చివరి సమావేశం కానుంది.

నేడు భిక్కనూరుకు షబ్బీర్ అలీ రాక

భిక్కనూరు : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వస్తున్నట్లు ఎంపీపీ గాల్ రెడ్డి తెలిపారు. మండల ప్రజా పరిషత్‌లో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారన్నారు. ఉదయం 11 గంటలకు సమావేశానికి గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు సింగిల్ విండో అధ్యక్షులు అధికారులు హాజరు కావాలన్నారు.

గుండెపోటుతో ఒకరి మృతి

- భార్య అనారోగ్యాన్ని తట్టుకోలేక..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి మంచంపట్టిన భార్య ఆరోగ్యంపై ఆందోళన చెందిన భర్త ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందిన ఘటన నాగిరెడ్డిపేట మండలంలోని ఏర్రకుంటతండాలో చోటుచేసుకుంది. మండలంలోని ఏర్రకుంటతండాకు చెందిన మలావత్ మంగ్లీ ఇటీవల నడుస్తున్న ఆర్టీసీ బస్సులో నుంచి కింద పడి తీవ్రంగా గాయపడింది. ఈ క్రమంలో ఈమె గత కొన్నిరోజులుగా మంచం పట్టింది. కాగా మంగ్లీ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందిన ఆమె భర్త మలావత్ హరిలాల్(63) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. కాగా జనవరి నెలాఖరు వరకు బెజుగం చెరువు తండా సర్పంచ్‌గా ఆయన కొనసాగారు. హరిలాల్ మృతి విషయం తెలుసుకున్న మండలంలోని పలువురు ప్రముఖులు తండాకు చేరుకొని మృతదేహానికి నివాళులు అర్పించారు.



హరిలాల్ (ఫైల్)

కూలీలకు జీవన భృతి ఇవ్వాలి



గాంధారి(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలకు జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ ఎంఎల్ వ్యవసాయ కూలీ సంఘం జిల్లా నాయకుడు ప్రకాశ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ సతీష్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే పార్టీ మార్పు



బాన్సువాడ : కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మొదటి సారిగా బాన్సువాడకు రావడంతో సోమవారం ఆయన నివాసం వద్ద పలువురు నేతలు కలిసి సన్మానించారు. నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు వచ్చి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే కార్యకర్తలకు వివరించారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ తదితరులు ఉన్నారు.

సర్కార్ బడిలో నాణ్యమైన విద్యనందిస్తాం

రామారెడ్డి : కాంగ్రెస్ సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తోందని జెడ్పీలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని పోసానిపేట గ్రామంలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను సందర్శించారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో భాగంగా వచ్చిన పనులను,గ్రామాభివృద్ధి కమిటి చేయించిన పనులను పరిశీలించారు.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ...విద్యతోనే జీవితం ఉన్నత శిఖరాలు వెళ్లతుందన్నారు. అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రతి పాఠశాలకు సౌకర్యాల ఏర్పాట్లలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలతో నిధులు మంజూరు చేసి పాఠశాలల బలోపేతానికి కృషి చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



పనులను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి

గర్భిణులకు వైద్య పరీక్షలు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని మత్తమాల పీహెచ్‌సీ కేంద్రంలో సోమవారం ఆరోగ్య సిబ్బంది గర్భిణులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్ కుమార్ వైద్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు.

టీచర్‌కు ఘనంగా వీడ్కోలు



బీబీపేట్ : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పదకొండేళ్లుగా పనిచేసిన ఉపాధ్యాయుడు శేఖర్ బదిలీ కావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రజాప్రతినిధులు సోమవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు భూమేశ్, వినోద్, లక్ష్మి, లింగం పాల్గొన్నారు.

అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : రైతులు తమ పంటలను సాగు చేసేటప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారిణి భాగ్యలక్ష్మి అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో సోమవారం సింగిల్ ఆధ్వర్యంలో రైతుబంధుపై చర్చించేందుకు ప్రత్యేక మహాసభను నిర్వహించారు. రైతులు అభిప్రాయాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ నర్సింలు, పర్యవేక్షణ అధికారి నగేష్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ ధర్మారెడ్డి, డైరెక్టర్లు, కార్యదర్శి నర్సింలు తదితరులున్నారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి

పారిశుధ్యం లోపించకుండా చూడాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా తగిన చర్యలను తీసుకోవాలని డీఎల్‌పీవో సురేందర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. వివాహ రిజిస్ట్రేషన్లకు సంబంధించి సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి అనుమానాలు ఉన్న సబ్ రిజిస్ట్రార్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్, సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ నూర్ ఖాన్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న డీఎల్‌పీవో సురేందర్

సంక్షిప్తం

తైబజార్ వేలం వాయిదా



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండల కేంద్రం గోపాల్‌పేట జీపీలో సోమవారం నిర్వహించిన తైబజార్ వేలంపాటలో పాల్గొనేందుకు కేవలం ఒక్కరు మాత్రమే రావడంతో వేలంపాటను ఈ నెల 4వ తేదికి వాయిదా వేశారు. 2024–25సంవత్సరానికి సంబంధించి గోపాల్‌పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం తైబజార్ వేలంపాట నిర్వహించారు. కాగా వేలంపాటలో పాల్గొనేందుకు కేవలం ఒక్కరూ మాత్రమే డిపాజిట్ చెల్లించడంతో వేలంపాటను వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య తెలిపారు. తిరిగి గురువారం గోపాల్‌పేట జీపీ కార్యాలయంలో తైబజార్ వేలం వేయనున్నట్లు చెప్పారు. వేలంపాటలో పాల్గొనేవారు రూ.50వేల డిపాజిట్‌గా చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

రేపు గాంధారిలో..

గాంధారి(ఎల్లారెడ్డి) : గాంధారి జీపీలో పరిధిలోని తైబజార్‌కు బుధవారం వేలం వేయనున్నట్లు జీపీ కార్యదర్శి నాగరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వేలం పాట చేరక పోవడంతో ఒక సారి వేలం రద్దు చేశారు. రద్దు చేసిన వేలంను తిరిగి బుధవారం నిర్వహిస్తామని కార్యదర్శి తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ ఒక లక్ష దరావత్తు పెట్టాలని, వేలంపాటలో తైబజార్ దక్కించుకున్న వారు వారం రోజుల్లో వేలం పాట మొత్త డబ్బులను చెల్లించాలన్నారు.

కేజీబీవీలో అడ్మిషన్లకు అవకాశం

బీబీపేట : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఇంటర్ మహిళా కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ మంగ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో బైపీసీలో 30 సీట్లు, ఎంపీసీలో 30 సీట్లకు అవకాశం ఉన్నాయని, పదోతరగతి పాసైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 99482 53678 సంప్రదించాలన్నారు.

నేడు మహాజన సభ

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి, లింగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అత్యవసర సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు కార్యదర్శులు సందీప్, శ్రీనివాస్ తెలిపారు. లింగంపేటలో మహాజనసభ ఉదయం 10 గంటలకు రైతు వేదికలో సమావేశం నిర్వహిస్తామన్నారు. అలాగే శెట్పల్లి సంగారెడ్డిలో మహా జనసభ 3 గంటలకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సభ్యులందరూ హాజరు కావాలని కోరారు.

రైతుబంధు అమలు చేయాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): సాగుచేసే భూములకు మాత్రమే రైతుబంధు అమలు చేయాలని రైతులు అన్నారు. సోమవారం మండలంలోని మీసానిపల్లి, మత్తమాల, ఆజామాబాద్ గ్రామాల్లో నిర్వహించిన రైతుల సమావేశంలో రైతులు మాట్లాడుతూ రైతుబంధు పథకాన్ని సాగుచేస్తున్న వారికి పదెకరాల లోపు ఉన్న వారికి మాత్రమే అందించాలని సూచించారు.ఆయా సొసైటీ కార్యదర్శులు పెంటయ్య, విశ్వనాథం, రాంచందర్, ఏవో హరీష్‌కుమార్, ఏఈవోలు పాల్గొన్నారు.